5. మా కొఱకై తన – ప్రాణము బెట్టిన – మాన్యుడవీవె యో ప్రభువా = మా కొరకై ధర – మరణము గెల్చిన – మహిమ స్వరూపుడ యో ప్రభువా ॥యేసువ॥

6. మాదు మనస్సును – హృదయము నాత్మను – నీదిగ గైకొను మో ప్రభువా = సాదర వాక్కులు – చక్కఁగc బలికియు – నాదరించుమము నో ప్రభువా ॥యేసువ॥

– బన్యన్ జోసఫ్

## 594 మట్టలాదివారము

రా –హిందూస్థానితోడి తా –ఆది

యేసుప్రభువు యెరూషలేము – ప్రవేశించిన విధము = భాసురముగ తన మహిమ చూడగా – జేసెను ఆ దినము ॥యేసు॥

1. భారవాహక గార్ధభమెక్కి – బాహాటముగాను = బయలుదేరెను జేజేలనగా – ప్రియమొప్పగతాను ॥యేసు॥

2. గట్టిగ పాడుచు – గంతులు వేయుచు – అట్టహాసముతో = కొట్టుచు కరతాళములను పెద్దగా – కూరిమి చూపిరిగా ॥యేసు॥

3. పిల్లలు పెద్దలు మెల్లగ బోవుచు – ఉల్లాసముతోను = చల్లని ప్రభువని జయములు గొట్టిరి – సంతోషముతోను ॥యేసు॥

4. కొందరు మూర్ఖులు – తొందర చేయుచు – ముందుకు వచ్చిరిగా = అందరు మానిన – అరచును రాళ్లని – అపుడా ప్రభువనగా॥యేసు॥

5. చిగురుటాకు చెట్ల కొమ్మలను – సొగసుగ మార్గములో = బాగుగ పరిరచిరి – భక్తిని చూపిరి – సాగుచు జనులంతా ॥యేసు॥

6. యెరూషలేము – గతిగని ప్రభువు – ఏడ్చెను ఎలుగెత్తి = మరియు యెరుషలేం దేవాలయమును – పరిశుభ్రత చేసె ॥యేసు॥

7. మనలోనున్న పాపము లెల్ల – మనుపును ఆ ప్రభువే = ఘనకృపశాంతులు – గల్గించియు మరి– ననయము బ్రోచునిలన్ ॥యేసు॥

– గేరా ప్రేమయ్య



## 595 మట్టలాదివారము

రా –మోహన తా –ఆది

మనోవిలసితంబౌ – దినంబు – మహిమాన్వితంబు = అనంతజగతీమనోహ రంబు – ఘనాదిప్రభుయశః ప్రకాశకంబు ॥మనో॥

1. మందమారుతములందము నొసగగ – డెందములకు నానందము నిడగా = సుందర పక్షుల సుమధురగానము సుఖావహంబై శోభించెనుగా ॥మనో॥

2. అరుణభాస్కరుని కిరణాకరము – ధరదిక్తటముల దరిజేరెనుగా = ధరా వలయమాఖర భానునిచే ధగద్ధగీయంబై వెల్గెనుగా ॥మనో॥

3. పులుగిల కిలకిల కలరవములతో – పొందుగ గలసిన భూరి రవంబు = లలితమనోహరశ్రావ్యమ వినుమా – తలపన్ దానికి కారణమేమో ॥మనో॥

4. రయమున నొలీవ నగంబుగనుమా – రభసయుక్తమగు జనమును గనుమా = జయంజయంబను జయ ధ్యానంబులు –వియదంతము జనమ్రోగుట వినుమా ॥మనో॥

5. ప్రసన్నవదనుడు – భానుతేజుడు –అసంఖ్యజనగణ పరివృతబలుడు = ప్రసితరాసభాసీనుడు యేసుడు – అసమ శాంతితో – నరుదెంచెనహో ॥మనో॥

6. జయములు బాడెడు బాల చయముతో – సాత్వికుడై రాసభంబు నెక్కి = జయోత్సవంబుతో సర్వేశ్వరుడు – చనిరాహృదయము సమర్పించె దము ॥మనో॥

– ఇ.జి. ఆనందము

# పరిశుద్ధ సిలువ పండుగ

## 596 సిలువ ఘనత

రా –ముఖారి తా –ఆది

సిలువేకదా చింతసదామహో – సిలువేకదా – మనకమోఘము – వెలలేని యాత్మ సంభోగము – విలసత్పరమ ద్రవ్యభాగ్యము – గుణత్యాగము ననురాగము మహా ॥సిలువే॥

1. సిలువ బోధకు చెవినొగ్గుమా – చెలువముగొన నాత్మ నొగ్గుము వల్ల నొప్పు నీకు సౌభాగ్యము – ఆత్మారోగ్యము నెంతో శ్లాఘ్యము ॥సిలువే॥